నమస్తే తెలంగాణ
బుధవారం 18 అక్టోబర్ 2023

ప్రజల మాట ప్రగతి బాట

# ధర్మపురి నియోజకవర్గం

నమస్తే తెలంగాణ CLASSIFIED

**కావలెను**

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

**WANTED**

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం-16k to 18k ఏజెంట్ కమిషన్ 6k, Ph: 9640468899, 9640258899.
NT-310352-All

**షాపు అమ్మబడును**

FOR SALE

★కరీంనగర్ మంకమ్మతోట మేన్‌రోడ్‌లో వున్న రూప క్లాత్ సెంటర్ 15 లక్షలు విలువ చేసే గల మెటిరీయల్, ఫర్నీచర్ 5 లక్షలకే అమ్మబడును. సెల్: 99498 66693.
NTK-316659

**CHANGE OF NAME**

★I, JALAPATI REDDY AMIREDDY, R/o. Q.No. T2-122, Power House Colony, Godavarikhani, Ramagundam, Peddapalli-505 209. Changed My Name as "JALAPATHI REDDY AMIREDDY".
NT-318150

★I, PATHI MALLESHWARI, R/o. H.No. 2-5, Theegala Dharmaram, Jagityal, TS. I have Changed after Marriage My Name as JANGILI MALLESHWARI, W/o. Jangili Ganesh.
NT-318150

★I, SOMIREDDY BHOOMAIAH, R/o. H.No. 1-36, Balepelli, Jagityal, TS. I have Changed My Name as SOMIREDDY BHOOMAREDDY, S/o. Somireddy Rajaram.
NT-318150

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

# కాంగ్రెస్ బడా మోసకారి



రాఘవపట్నం మాజీ ఎంపీటీసీ రాజేందర్‌ను పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానిస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్

- వాళ్లు చెప్పేవన్నీ అబద్ధాలే
- గులాబీ గెలుపే లక్ష్యంగా ముందుకుసాగాలి
- రాష్ట్ర మంత్రి కొప్పుల
- గొల్లపల్లిలో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం
- బీఆర్‌ఎస్‌లోకి బీజేపీ, కాంగ్రెస్ నుంచి చేరికలు

గొల్లపల్లి, అక్టోబర్ 17: 'కాంగ్రెస్ పెద్ద మోసకారి. ఆ పార్టీ నాయకులు నోరు తెరిస్తే చాలు అన్నీ అబద్ధాలే. ఎన్నికలు వస్తున్నయని మళ్లీ ప్రజల వద్దకు వస్తున్నరు. సాధ్యంకాని హామీలు ఇస్తూ ప్రజలను మభ్యపెట్టేందుకు యత్నిస్తున్నరు. ముఖ్యంగా ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూస్తున్నరు. బీఆర్‌ఎస్ శ్రేణులకు నేనొక్కటే చెబుతున్నా. కాంగ్రెస్ పార్టీ ఎత్తులన్నీ చిత్తు చేయాలి. గట్టిగా బుద్ధి చెప్పాలి' అని మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. మంగళవారం గొల్లపల్లి మండలం గోవింద్‌పల్లిలోని శ్రీ వెంకటేశ్వర గార్డెన్‌లో బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకుల సమన్వయం సమావేశంలో పాల్గొని, మాట్లాడారు. కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి బీఆర్‌ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ రాష్ర్టాన్ని ఏండ్ల కొద్ది పాలించి చేసిందేమీ లేదని, ప్రజల కష్టాలు పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు అధికారం కోసం సాధ్యం కానీ హామీలు ఇస్తున్నదని మండిపడ్డారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో చూసి ఆ పార్టీ నేతల దిమ్మ తిరిగిందని, ఏం చేయాలో అర్థంకావడం లేదని ఎద్దేవా చేశారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. ఇప్పుడు మూడోసారి అధికారంలోకి వస్తే తెల్ల రేషన్ కార్డున్న ప్రతి మహిళకు నెలకు రూ.3వేలు అందిస్తామని, ప్రజలందరికీ రూ.5 లక్షల కేసీఆర్ బీమా వర్తింపజేస్తామని, ఇంకా ఆసరా పింఛన్ రూ.2,016 నుంచి రూ.5,016, రైతుబంధు ఎకరానికి రూ.10వేల నుంచి రూ.16 వేలకు పెంచుకుంటామని చెప్పారు. ప్రజల కష్ట సుఖాల్లో అండగా ఉండే ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని, కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్ నాయకత్వానికి మద్దతివ్వాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్, ఎంపీపీ శంకరయ్య, జడ్పీటీసీ జలందర్, ఏఎంసీ చైర్మన్ హన్మాండ్లు, వైస్ చైర్మన్ లింగా రెడ్డి, వైస్ ఎంపీపీ సత్యం, ప్యాక్స్ అధ్యక్షులు రాజ సుమన్ రావు, మధవరావు, పార్టీ అధ్యక్షుడు రమేశ్, యూత్ అధ్యక్షుడు రవీందర్, జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గంగారెడ్డి, మండల కోఆర్డినేటర్ గంగాధర్, యూత్ కోఆర్డినేటర్ రాంచందర్ రెడ్డి, అధికార ప్రతినిధి రవీందర్ రెడ్డి, ఉపసర్పంచి మారం రాజశేఖర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు లింగా రెడ్డి, నారాయణ రెడ్డి, నాయకులు అశోక్ రావు, కొమరయ్య ఉన్నారు.

### పార్టీలో భారీ చేరికలు

బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో, ప్రభుత్వం అభివృద్ధికి ఆకర్షితులై గొల్లపల్లి మండలంలోని పలు గ్రామాల బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు 500 మంది మంత్రి కొప్పుల సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. గొల్లపల్లి ఆర్యవైశ్య సంఘ భవనంలో జరిగిన కార్యక్రమంలో గొల్లపల్లి ఉపసర్పంచి మారం రాజశేఖర్ ఆధ్వర్యంలో బోనగిరి వెంకటేశ్ అతని అనుచరులు 100 మందితోపాటు 30 మంది మహిళలు, శ్రీరాములపల్లికి చెందిన 20 మంది కార్యకర్తలు చేరారు. ఇక రాఘవపట్నంలో మాజీ ఎంపీటీసీ బుర్ర రాజేందర్ గౌడ్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి కాసాని గంగాధర్, బీజేపీ బూత్ కమిటీ అధ్యక్షులు అంకం రాందాస్, రాజ్, బుర్ర నరేష్, నాగరాజ్‌తో 200 మంది యువకులు, మహిళలు చేరారు. అబ్బాపూర్‌లో జరిగిన కార్యక్రమంలో బీజేపీకి చెందిన ఉపసర్పంచి మిల్కురి నర్సయ్య, బీజేవైఎం మండల కార్యదర్శి లక్కం సాయి కుమార్, బీజేపీ నాయకులు ఆకుల రవి, బొట్ల గోపాల్, రాఖేశ్, కాంగ్రెస్ నుంచి జక్కుల నారాయణ, చెవుల మహేశ్, లొత్తునూర్‌లో కాంగ్రెస్ నుంచి 60 మంది బీఆర్‌ఎస్‌లో చేరగా, మంత్రి ఈశ్వర్ కండువా కప్పి ఆహ్వానించారు.

### శాఖాపూర్ గ్రామం నుంచి

వెల్గటూర్, అక్టోబర్ 17: శాఖాపూర్ గ్రామం నుంచి కాంగ్రెస్, బీజేపీలకు చెందిన ఎలిగేటి వెంకటేశ్, నేరెళ్ల గణేశ్, తనుగుల హరీశ్, తనుగుల సంజీవ్, యాసిన్‌తో పాటు మరో 70 మంది యువకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి ఈశ్వర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ తిరుగులేని రాజకీయ శక్తి అని, కాంగ్రెస్, బీజేపీలు ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయారన్నారు. సీఎం కేసీఆర్ చేపట్టిని అభివృద్ధి, సంక్షేమ పథకాల ముందు కాంగ్రెస్, బీజేపీలు తుడిచిపెట్టుకుపోతాయన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గండ్ర సుధీర్‌రావు, మూగల సత్యం, రామస్వామి, రమేశ్, జగదీశ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# పథకాలను వివరిస్తూ.. ఓటు అభ్యర్థిస్తూ

వెల్గటూర్, అక్టోబర్ 17: తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి చేపట్టిన పథకాలను వివరిస్తూ ధర్మపురి నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించి కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని బీఆర్‌ఎస్ మండల యువత, బీసీ సెల్ అధ్యక్షుడు రామగిరి మల్లేశ్, చింతల తిరుపతి అన్నారు. మంగళవారం ఎండపల్లి మండలంలోని శానబండలో బీఆర్‌ఎస్ ముఖ్య నాయకులతో సమావేశమై మాట్లాడుతూ, బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ బిటుకు పద్మ-శ్రీహరి, వైస్ ఎంపీపీ కవిత-దేవేందర్‌రెడ్డి, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మాదాసు సత్తయ్య, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు గాదం భాస్కర్, నాయకులు మేర్గు జానీ, యాళ్ల రాంరెడ్డి, వెంకటమ్మ, కడారి రాజు, బోదస్ రవి, కమలాకర్, బుచ్చిరెడ్డి, గాదం నరేశ్, చిలువేరి అనిల్ తదితరులు ఉన్నారు.

### నందగిరిలో బీఆర్‌ఎస్ నాయకుల ఎన్నికల ప్రచారం

పెగడపల్లి, అక్టోబర్ 17: నందగిరి గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకులు మంగళవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ



పెగడపల్లి: మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపిచాలని కోరారు. మంత్రి ఈశ్వర్ చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ, మరింత అభివృద్ధికి బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్ల వద్దకు వెళ్లి లబ్దిదారులను ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి నారెడ్డి రాజిరెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షుడు మాల రవి ఉన్నారు.

# బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి

- సీఎం కేసీఆర్ సారథ్యంలో సంక్షేమ పాలన
- సంజయ్ కల్వకుంట్లను ఆశీర్వదించండి
- కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు



మెట్‌పల్లి : కండువా కప్పతున్న ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి, అక్టోబర్17: బీఆర్‌ఎస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యమవుతున్నదని, సీఎం కేసీఆర్ సారథ్యంలో సంక్షేమ పాలన నడుస్తున్నదని కోరుట్ల ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పేర్కొన్నారు. మంగళవారం మెట్‌పల్లి పట్టణంలోని 12వ వార్డుకు చెందిన 50 యువకులు బీఆర్‌ఎస్‌లో చేరగా, వీరికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. బీఆర్‌ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం, సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమన్నారు. పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని, పని చేసే వారికి తప్పకుండా గుర్తింపు, సముచిత స్థానం ఉంటుందన్నారు. బీఆర్‌ఎస్ కోరుట్ల ఎమ్మెల్యే అభ్యర్థి డా. కల్వకుంట్ల సంజయ్‌ను ఆశీర్వదించి, భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, బీఆర్‌ఎస్ 20వ వార్డు ఇన్‌చార్జి ఉజగిరి శ్రీనివాస్, నవీన్, మొరపు జలంధర్, నాగేశ్, గంగాధర్, అనిల్, రాహుల్, ఉపేందర్, సంపత్, నర్సింగ్ పాల్గొన్నారు.

# ప్రజా సేవకే పోలీస్

- ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ ■ బాధ్యతల స్వీకరణ



ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

జగిత్యాల కలెక్టరేట్, అక్టోబర్ 17: ప్రజలకు సేవ చేసేందుకే పోలీసు శాఖ ఉన్నదని, ప్రజలు నేరుగా తమ సమస్యలను తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ సూచించారు. మంగళవారం జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. కాగా, అంతకుముందు విధుల్లో చేరేందుకు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి వచ్చిన ఆయనకు పోలీసులు గౌరవ వందనాన్ని సమర్పించారు. అడిషనల్ ఎస్పీ ప్రభాకర్‌రావు, డీఎస్పీలు వచ్చి ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేసి, స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికలు జిల్లాలో స్వేచ్ఛాయుత వాతావరనంలో జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఓటర్లు నిర్భయంగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ, మహిళా భద్రత, సైబర్ నేరాల తగ్గింపే ప్రధానమన్నారు. ట్రాఫిక్‌కు సంబంధించిన విషయాలపై దృష్టిసారిస్తామన్నారు. ఎలక్షన్‌లలో జరిగే అక్రమాలు, ఎలక్షన్ కడ్ ఉల్లంఘనలకు సంబంధించిన డయల్ 100కు, సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు, పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రభాకర్‌రావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ భీమ్‌రావు, జగిత్యాల, మెట్‌పెల్లి డీఎస్పీలు వెంకటస్వామి, రవీంద్రరెడ్డి, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర్‌రావు, జగిత్యాల టౌన్, రూరల్ ఇన్‌స్పెక్టర్లు నటేశ్, ఆరీఫ్ అలీఖాన్, ఆర్‌ఐలు, డీపీవో సిబ్బంది ఉన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్‌పై అభిమానం

### ఎన్నికల నిధి కింద మైనార్టీ నేత అసద్ రూ.10వేల సాయం

జగిత్యాల, అక్టోబర్ 17: జగిత్యాల బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్‌పై జిల్లా కేంద్రానికి చెందిన ఓ మైనార్టీ యువ నేత అసద్ అభిమానాన్ని చాటుకున్నాడు. ఎన్నికల ఖర్చు కింద రూ.10వేల సాయం చేశాడు. మంగళవారం జిల్లా కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్సీ కవిత చేతుల మీదుగా ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు చెక్కు అందజేశాడు. కార్యక్రమంలో జడ్పీచైర్‌పర్సన్ దావ వసంత, ఎమ్మెల్యే సతీమణి రాధిక, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఆర్పీలు రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొంటే చర్యలు

జగిత్యాల అర్బన్, అక్టోబర్ 17: మెప్మా ఆర్పీలు, మున్సిపల్ వార్డు ఆఫీసర్లు ఎన్నికలకు సంబంధించి రాజకీయ పార్టీల కార్యక్రమాలకు హాజరైతే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ అనిల్ బాబు తెలిపారు. జగిత్యాల మున్సిపల్ పరిధిలోని మహిళా సమాఖ్య ఆర్పీలు, వార్డు ఆఫీసర్లతో మున్సిపల్ కమిషనర్ అనిల్‌బాబు మంగళవారం అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆర్పీలు రాజయకీయ పార్టీలకు సంబంధించిన కార్యక్రమాల్లో పాల్గొనడం, పార్టీల సమావేశాలకు జనాలకు తరలించడం, జన సమీకరణ చేయడం వంటి కార్యకలాపాలకు పాల్పడితే సంబంధిత ఆర్పీలపై ఎన్నికల నియమావళి ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.